

టన్ను చీనీ రూ.18 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో గురువారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.18 వేలు పలికాయి. మార్కెట్‌కు 271 టన్నుల చీనీకాయలు అమ్మకానికి వచ్చాయి.



కిలో టమాట రూ.23

అనంతపురం శివారు కక్కలపల్లి మండీలో గురువారం కిలో టమాట గరిష్టంగా రూ.23, కనిష్టం రూ.6 ప్రకారం ధర పలికాయి.

గరిష్టం/కనిష్టం
38.1°/23.6°

జిల్లా అంతటా గురువారం పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉక్కపోత అధికంగా ఉంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై అక్కడక్కడా తుంపర్లు పడ్డాయి. గంటకు 6 నుంచి 10 కి.మీ వేగంతో గాలి వీచింది.

న్యూస్‌రీల్

అక్కడక్కడా వర్షాలు

- నేడు, రేపు వర్షసూచన



అనంతపురం అగ్రికల్చర్: జిల్లాలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిశాయి. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు 10 మండలాల పరిధిలో 3 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. కణేకల్లు మండలంలో 22 మి.మీ, బొమ్మనహాళ్ 20 మి.మీ, డీ.హీరేహాళ్ 18 మి.మీ, కళ్యాణదుర్గం 10.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆగస్టు సాధారణం 88.3 మి.మీ కాగా ప్రస్తుతానికి 41.8 మి.మీ వర్షం కురిసింది. ఈ ఖరీఫ్‌లో జూన్ 1 నుంచి 161.9 మి.మీ గానూ 32 శాతం అధికంగా 213.9 మి.మీ నమోదైంది. 19 వర్షపు రోజులు (రెయినీడేస్) నమోదయ్యాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాకు రానున్న రెండు రోజులూ వర్షసూచన ఉన్నట్లు వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ శంకరబాబు, డాక్టర్ జి.నారాయణస్వామి తెలిపారు. పలు చోట్ల ఈదురుగాలులు వీయడంతో పాటు ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. ఒకట్రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడతాయన్నారు.

పీఏబీఆర్ @ 1 టీఎంసీ



పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్

కూడేరు: మండల పరిధిలోని పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ఒక టీఎంసీ నీరు నిల్వ ఉంది. కొన్ని రోజులుగా తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీ ద్వారా పీఏబీఆర్‌లోకి 668 క్యూసెక్కుల నీరు చేరుతోంది. తుంగభద్ర జలాలు డ్యాంలోకి సరఫరా కాకముందు 0.452 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. గురువారం నాటికి పీఏబీఆర్‌లో 1.059 టీఎంసీల నీరు ఉన్నట్లు డ్యాం ఇరిగేషన్ జేఈఈ లక్ష్మీదేవి తెలిపారు. డ్యాం సమీపంలోని శ్రీరామిరెడ్డి, ఉరవకొండ, సత్యసాయి, అనంతపురం, కూడేరు తాగునీటి ప్రాజెక్టులకు రోజుకు 55 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

ప్రాణం తీసిన ఈత సరదా



మృతి చెందిన రవి

కణేకల్లు: ఈత సరదా ఓ విద్యార్థి ప్రాణాలను బలిగొంది. స్కూలులో స్వాతంత్య్ర దినోత్సవం జరుపుకొని, అదే ఉత్సాహంలో స్నేహితులతో కలిసి వేదావతి హగరిలో ఈత కొడదామని వెళ్లి గంట వ్యవధిలోనే విగత జీవి అయ్యాడు. ఈ విషాద సంఘటన కణేకల్లు మండలంలోని మాల్యాం గ్రామంలో చోటు చేసుకొంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మంగలి లక్ష్మీ, అమ్రేష్ దంపతుల కుమారుడు మంగలి రవికుమార్ అలియాస్ రాజేష్ (12) స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్నాడు. గురువారం ఉదయం స్కూల్‌లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవంలో రాజేష్ పాల్గొన్నాడు. మధ్యాహ్నం స్నేహితులతో కలిసి వేదావతి హగరి నదిలో ఈతకు వెళ్లాడు. ఈ క్రమంలోనే గుంతలో మునిగిపోయాడు. అతన్ని కాపాడేందుకు స్నేహితులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో వారు అటుగా వెళుతున్న వారికి చెప్పగా, ఓ వ్యక్తి రవిని బయటికితీశాడు. తల్లిదండ్రులు చికిత్స కోసం కణేకల్లు ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా, అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ శంకర్‌రెడ్డి తెలిపారు.

ఐఎస్‌ఓ సర్టిఫికెట్ అందజేత



మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకుంటున్న ఆర్డీఓ రాణిసుస్మిత

కళ్యాణదుర్గం: స్థానిక ఆర్డీఓ కార్యాలయానికి ఐఎస్‌ఓ 9001–2015 సర్టిఫికెట్ లభించింది. గురువారం అనంతపురంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మిత సర్టిఫికెట్ అందుకున్నారు. తమ కార్యాలయానికి ఐఎస్‌ఓ సర్టిఫికెట్ అందడం సంతోషంగా ఉందని, కలెక్టర్ వినోద్‌కుమార్ సహకారం మరువలేనిదని ఆర్డీఓ తెలిపారు.

మురిసిన మువ్వన్నెలు

- అంబరాన్నంటిన స్వాతంత్య్ర సంబరం
- జిల్లావ్యాప్తంగా ఘనంగా వేడుకలు
- అనంతపురం పరేడ్ గ్రౌండ్‌లో వెల్లివిరిసిన సమైక్యతా భావం
- మహనీయుల త్యాగాలను కళ్లకు కట్టిన విద్యార్థులు
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పయ్యావుల కేశవ్
- జిల్లా అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రకటన
- 'తల్లికి వందనం' మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు వెల్లడి



అనంతపురం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న మంత్రి కేశవ్, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ మురళీకృష్ణ

అనంతపురం అర్బన్/కల్చరల్: మువ్వన్నెలు మురిశాయి. త్యాగధనుల కీర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకున్నారు. మహనీయుల బాటలో పయనిద్దామని ప్రతిన బూనారు. గురువారం జిల్లావ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలు అంబరమంటాయి. వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాను ఆవిష్కరించారు. అనంతపురం పరేడ్ గ్రౌండ్‌లో సమైక్యతా భావం వెల్లివిరిసింది. వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు.

ఉట్టిపడిన దేశభక్తి

స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఆటపాటలతో ఆకట్టుకున్నారు. దేశభక్తిని, ఐక్యతా భావనను ఘనంగా చాటారు. రక్షక్ ప్రీ ప్రైమరీ పోలీసు పాఠశాల, ఆత్మకూరు, కూడేరు, బీకేఎస్ కస్తూర్బా విద్యాలయాలు, నగరానికి చెందిన కేఎస్‌ఆర్ ప్రభుత్వ పాఠశాల, గొల్లపల్లి మాంటిస్సోరి ఎలైట్ పాఠశాలల విద్యార్థులను అతిథులు అభినందించారు. జ్ఞాపికలతో సత్కరించారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు ఆలోచింపజేశాయి. వ్యవసాయ, వైద్య, గృహ నిర్మాణ శాఖలకు చెందిన శకటాలు వరుసగా ఒకటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచి బహుమతులను గెలుచుకున్నాయి. స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబ సభ్యులను అధికారులు సత్కరించారు.

- పోలీసు జాగిలాలు చేసిన విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ముందుగా మంత్రికి పుష్ప గుచ్ఛం అందజేసి వందనం సమర్పించాయి. రింగు మధ్య నుంచి దూకడం, వాసన చూడడం ద్వారా పేలుడు పదార్థాలను గుర్తించడం వంటి విన్యాసాలు ఎంతగానో అలరించాయి.
- జిల్లాలో 21 శాఖలకు ఐఎస్‌ఓ గుర్తింపు లభించింది. మంత్రి పయ్యావుల కేశవ్ ఐఎస్‌ఓ సర్టిఫికెట్లు అందజేశారు.
- పోలీసు పరేడ్ మైదానంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి కేశవ్ సందర్శించారు. ఆయన వెంట ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ కేవీ మురళీ కృష్ణ ఉన్నారు.

జిల్లా అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



ప్రసంగిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

జిల్లా అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కేశవ్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవంలో ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సంక్షేమ పథకాలు అర్హుల దరిచేర్చుదామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం మొత్తాన్ని రూ.4 వేలకు పెంచి అందిస్తున్నామన్నారు. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నామన్నారు. స్త్రీ నిధి పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి కల్పిస్తున్నామని, ఈ ఆర్థిక సంవత్సరంలో 4,702 సంఘాలకు రూ.37.32 కోట్ల రుణం అందించామన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక, ఆర్థిక ఆసరా కల్పించేందుకు బీమా కంపెనీలతో సంబంధం లేకుండా చంద్రన్న బీమా కింద పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని, పథకం కింద 5.93 లక్షల కుటుంబాలు నమోదైనట్లు వెల్లడించారు. మహిళా శిశు సంక్షేమంలో భాగంగా 2,302 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 1.78 లక్షల మంది పిల్లలకు పౌష్టికాహారం అందించామన్నారు. పిల్లలకు ప్రత్యేక పోషణ, హైరిస్క్ గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ, వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద హెల్త్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల వరకూ వైద్య ఖర్చును ప్రభుత్వం భరిస్తుందన్నారు. తల్లికి వందనం పథకం కింద నిరుపేద కుటుంబాల ఇళ్లలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది చదువులకూ సాయం అందించేందుకు మార్గదర్శకాలు రూపొందిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ ఏడాది 37,500 హెక్టార్లకు సూక్ష్మ నీటి పరికరాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మత్స్య శాఖ ద్వారా ఈ ఏడాది 2,623 టన్నుల రొయ్యల ఉత్పత్తి సాధించామన్నారు. ఉచిత విద్యుత్ పథకం కింద వ్యవసాయ సర్వీసులకు రోజూ 9 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. హంద్రీ–నీవా ద్వారా జిల్లాలో చెరువులు నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు కేటాయించి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర అభివృద్ధి పనులకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.66 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సింగిల్ విండో డెస్క్ ద్వారా 102 పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు చేశామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 8 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని, వాటి ద్వారా తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నగర పాలక సంస్థ మేయర్ వసీం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శన



అగ్నిమాపక శాఖ సిబ్బంది పరేడ్



భరత మాతకు వందనం సమర్పిస్తూ సాంస్కృతిక నృత్యాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు



స్వాతంత్య్ర దినోత్సవంలో పాల్గొన్న జిల్లా అధికారులు



పోలీసు జాగిలాల విన్యాసం

గర్భశోకం.. కన్నీటి సంద్రం

- భర్త వేధింపులు తాళలేక నిండు గర్భిణి ఆత్మహత్య
- కణేకల్లు మండలం కె.మారెంపల్లిలో విషాదం



వీరమ్మ (ఫైల్)

కణేకల్లు: భర్త వేధింపులు భరించలేక 9 నెలల నిండు గర్భిణి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. మరో రెండు వారాలు గడిస్తే కాన్పు జరిగి పండంటి బిడ్డకు జన్మనివ్వాల్సి ఉండగా ఆలోపే అఘాయిత్యానికి పాల్పడింది. ఈ విషాద సంఘటన మండలంలోని కె.మారెంపల్లిలో గురువారం చోటు చేసుకొంది. వివరాలు.. మారెంపల్లికి చెందిన తాయమ్మ, వన్నూరుస్వామి దంపతుల కుమార్తె వీరమ్మ (36)కు 13 ఏళ్ల క్రితం కర్ణాటకలోని దావణగెరెకు చెందిన లింగరాజుతో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ.80 వేలతో పాటు 4 తులాల బంగారు, ఒక బైకు కట్నంగా ఇచ్చారు. వీరికి ఇద్దరు కుమార్తెలు బిందుశ్రీ (12), తనుశ్రీ (9) సంతానం. తాగుడు, క్రికెట్ బెట్టింగ్, జల్సాలకు అలవాటు పడిన లింగరాజు తరచూ భార్యను వేధించేవాడు. తాను ఏదైనా దుకాణం పెట్టుకొని వ్యాపారం చేసుకుంటానని, డబ్బులిప్పించాలని భార్యను ఒత్తిడి చేయగా రూ. లక్షన్నర ఇప్పించింది. అనంతరం చేసిన అప్పులు తీర్చడానికి డబ్బులిప్పించమని డిమాండ్ చేస్తే మళ్లీ రూ.5 లక్షలు తండ్రితో వీరమ్మ ఇప్పించింది. అయినా, అతడిలో మార్పు రాకపోవడంతో పుట్టింటికి రాగా, పెద్దలు నచ్చజెప్పి పంపారు. బెంగళూరులో అతని బావమరిది వీరేష్ కొరియర్ షాపులో పని కూడా చూపారు. దీంతో లింగరాజు బెంగళూరులోనే కాపురం పెట్టాడు. ఈ క్రమంలోనే వీరమ్మ గర్భం దాల్చింది. ప్రస్తుతం 9 నెలల గర్భిణి. ఇటీవల తాగుడు, బెట్టింగ్‌ల బాట పట్టిన లింగరాజు మళ్లీ ఆమెను వేధించడం ప్రారంభించాడు. విషయాన్ని తల్లిదండ్రులకు వీరమ్మ ఫోన్‌లో చెప్పగా.. అక్కడే ఉంటే ఆరోగ్యం దెబ్బతింటుందని కాన్పు కోసం మారెంపల్లికి వచ్చేయాలని వారు సూచించారు. పిల్లలు పాఠశాలకు వెళ్తుండడంతో వారిని భర్త దగ్గరే వదిలేసి 5 రోజుల క్రితం గ్రామానికి వచ్చేసింది. రెండు రోజుల క్రితం భార్యకు ఫోన్ చేసిన లింగరాజు అప్పులున్నాయి, మీ వారితో రూ. 3 లక్షలు ఇప్పించమని డిమాండ్ చేశాడు. ఆమె సాధ్యం కాదని చెప్పడంతో ఆ కోపాన్ని పిల్లలపై చూపాడు. మంగళవారం రాత్రి వారిని చితక బాదాడు. విషయాన్ని వారు ఫోన్‌లో వీరమ్మకు చెప్పగా.. ఆమె వెంటనే బెంగళూరులోని సోదరుడికి ఫోన్ చేసి పిల్లలిద్దర్నీ తన ఇంటికి తీసుకెళ్లమని చెప్పింది. దీంతో ఆగ్రహం చెందిన లింగరాజు బుధవారం రాత్రి భార్యకు ఫోన్ చేసి నోటికొచ్చినట్టు తిట్టాడు. జీవితంపై విరక్తి చెందిన వీరమ్మ గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. రెండు వారాల్లో పండంటి బిడ్డకు జన్మనివ్వాల్సిన ఆమె అనంతలోకాలకు వెళ్లడంతో కుటుంబసభ్యులతో పాటు బంధువులు బోరున విలపించారు. 'నీపైనే ఎన్నో ఆశలు పెట్టుకొన్న బిడ్డలను వదిలేసి పోయావా' అంటూ రోదించారు. బొమ్మనహాళ్ ఎస్‌ఐ శ్రీనివాసులు, ఏఎస్‌ఐ శంకర్‌రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

విద్యుత్ షాక్‌తో గర్భిణి మృతి



మృతి చెందిన కావేరి

గుమ్మఘట్ట: మండలంలోని బీటీపీ గ్రామంలో గొల్ల కావేరి (27) అనే గర్భిణి విద్యుత్ షాక్‌కు గురై గురువారం మృతి చెందింది. స్థానికులు తెలిపిన మేరకు.. గ్రామానికి చెందిన గొల్ల క్యాతప్ప, యశోదమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. మూడో కుమార్తె కావేరిని 8 ఏళ్ల క్రితం కేపీ కుంట గ్రామానికి చెందిన శివన్నకు ఇచ్చి వివాహం చేశారు. వారికి ఒక కుమారుడున్నాడు. ఈ క్రమంలోనే కావేరి గర్భం దాల్చింది. ఎనిమిదో నెల గర్భిణి కావడంతో కాన్పు కోసం ఇటీవల పుట్టింటికి వచ్చింది. తండ్రి క్యాతప్ప నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి గురువారం విద్యుత్ మోటార్ సహాయంతో నీటితో క్యూరింగ్ చేసే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురైంది. కుటుంబసభ్యులు హుటాహుటిన రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు మరణించినట్లు నిర్ధారించారు. విగతజీవిగా పడి ఉన్న కావేరిని చూసి కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. 'వద్దమ్మా అని చెప్పినా వినకపోతివి తల్లీ' అంటూ తండ్రి రోదించిన తీరు అందరినీ కలచివేసింది.

మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్య్రం



పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

- గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్
- మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం కార్పొరేషన్: మహనీయుల త్యాగ ఫలితంతోనే దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయం వద్ద ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వారి నుంచి మన దేశాన్ని కాపాడేందుకు ఎన్నో ఉద్యమాలు జరిగాయన్నారు. ఎంతో మంది అమరులయ్యారన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కుల,మత రాజకీయాలకతీతంగా గడప గడపకూ సంక్షేమాన్ని అందించారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.రెండున్నర లక్షల కోట్లను ప్రజల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పాలన తీసుకెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ వెన్నం శివరామిరెడ్డి, పార్టీ నగరాధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి, మహిళా విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణవేణి, అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, ఎగ్గుల శ్రీనివాసులు, సైఫుల్లాబేగ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేంద్రరెడ్డి, నాయకులు మీసాల రంగన్న, అశ్వర్థ నాయక్, పామిడి వీరాంజనేయులు, గౌస్‌బేగ్, రిలాక్స్ నాగరాజు, అమర్‌నాథ్‌రెడ్డి, రాధాకృష్ణ, అనిల్‌కుమార్ గౌడ్, రామయ్య, సాకే కుళ్లాయస్వామి, భారతి, అంజలి, కార్పొరేటర్లు రహంతుల్లా, లీలావతి, గురుశేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మిడుతూరులో చోరీ

పెద్దవడుగూరు: మండలంలోని మిడుతూరులో చోరీ జరిగింది. గ్రామంలో నివాసముంటున్న కాటమ్మగారి అనందకుమారి గురువారం ఉదయం ఇంటికి తాళం వేసి భర్తతో కలసి పొలానికి వెళ్లింది. విషయాన్ని గుర్తించిన దుండగులు... తాళం బద్దలుగొట్టి లోపలకు ప్రవేశించారు. బీరువాలోని 27 గ్రాముల బంగారు, 20 గ్రాముల వెండి, రూ.12 వేల నగదు అపహరించుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ చిన్న రెడ్డప్ప తెలిపారు.

చికిత్స పొందుతూ జేఎల్‌ఎం మృతి


మాధవయ్య (ఫైల్)

రాప్తాడు: మరమ్మతుల చేస్తుండగా స్తంభంపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడిన జేఎల్‌ఎం ... చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు.... అనంతపురానికి చెందిన పి.మాధవయ్య... రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి, అయ్యవారిపల్లి, గంగలకుంట గ్రామాలకు విద్యుత్‌శాఖ జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 22న రామినేపల్లిలో విద్యుత్ బ్రేక్ డౌన్ కావడంతో స్తంభం ఎక్కి మరమ్మతు చేస్తుండగా గాలి బలంగా వీచడంతో 11 కేవీ విద్యుత్ లైన్ల ద్వారా ఇండెక్షన్ షాక్ తగిలి పై నుంచి కిందపడ్డాడు. ఘటనలో మాధవయ్య తల, వెన్నముక, ఉపిరితిత్తులకు బలమైన దెబ్బలు తగిలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి సహచర సిబ్బంది తీసుకెళ్లారు. చికిత్సకు స్పందించక గురువారం ఆయన మృతి చెందాడు. మాధవయ్యకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.



మొదటి బహుమతిని దక్కించుకున్న వ్యవసాయ శాఖ శకటం



ద్వితీయ బహుమతి దక్కించుకున్న వైద్య ఆరోగ్య శాఖ శకటం


తృతీయ స్థానంలో నిలిచిన గృహ నిర్మాణ శాఖ శకటం

● ఉత్తమ సేవలకు ప్రశంస

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు ప్రకటించారు. వివిధ శాఖలకు చెందిన 15 మంది జిల్లా అధికారులు, 372 మంది ఉద్యోగులను కలిపి మొత్తంగా 387 మందికి అవార్డులకు ఎంపిక చే శారు. వీరందరికీ విశిష్ట సేవా ప్రశంసాపత్రాలను మంత్రి పయ్యావుల కేశవ్ ప్రదానం చేశారు. అలాగే శకటాల ప్రదర్శనలో వ్యవసాయ శాఖకు ప్రథమ స్థానం, వైద్య ఆరోగ్య శాఖకు రెండో స్థానం, స్థానం, గృహనిర్మాణ శాఖకు మూడో స్థానం దక్కాయి. వేడుకల్లో జలవనరులు, నీటి యాజమన్య సంస్థ, విద్యా శాఖ, మహిళ శిశు సంక్షేమ, అగ్నిమాపక, పోలీసు వజ్ర వాహన శకటాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

– అనంతపురం అర్బన్:

డీఐజీ, ఎస్పీ కార్యాలయంలో...

అనంతపురం సెంట్రల్: అనంతపురం రేంజ్ డీఐజీ, ఎస్పీ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఐజీ కార్యాలయంలో డీఐజీ డాక్టర్ షిమోషి, డీపీఓలో ఎస్పీ కేవీ మురళీకృష్ణ జాతీయ పతాకాలను ఆవిష్కరించి, మాట్లాడారు. కార్యక్రమంలో కార్యక్రమంలో అదనపు ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఏఆర్ డీఎస్పీ మునిరాజ తదితరులు పాల్గొన్నారు.


అనంతపురంలోని పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న (చిత్రంలో) కలెక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ మురళీకృష్ణ


వినీత్‌కుమార్ డీఎఫ్‌ఓ
రామకృష్ణారెడ్డి డీఆర్వో
వసంతబాబు, ఆర్డీఓ (అనంతపురం)
శ్రీనివాసులురెడ్డి, ఆర్డీఓ (గుంతకల్లు)
రాణి సుష్మిత, ఆర్డీఓ (కళ్యాణదుర్గం)
ఉమామహేశ్వరమ్మ, జేడీఏ, అనంతపురం
అరుణకుమారి జిల్లా కో ఆపరేటివ్ అధికారి
వీర్రాజు, డీటీసీ
వెంకటరమణ నాయక్, ఆర్‌ఐఓ
శ్రీదేవి, ఐసీడీఎస్ పీడీ
ఈబీ.దేవి, డీఎంహెచ్‌ఓ
ప్రభాకర్‌రావు, డీపీఓ
శ్రీనివాసరెడ్డి, డీఎఫ్‌ఓ, అగ్నిమాపకశాఖ
మునిరాజ, డీఎస్పీ, ఏఆర్


జనార్దననాయుడు, డీఎస్పీ, తాడిపత్రి
శివభాస్కర్‌రెడ్డి, డీఎస్పీ, గుంతకల్లు
రవిబాబు, డీఎస్పీ, కళ్యాణదుర్గం
శివారెడ్డి, డీఎస్పీ, అనంతపురం రూరల్
వెంకటలక్ష్మమ్మ, సీఐ, సెబ్, అనంతపురం
దేవానంద్, సీఐ, పీసీఆర్
ఇస్మాయిల్, సీఐ, సీసీఎస్
జవహర్‌బాబు, సీఐ, ఎక్సైజ్
ఇందిర, సీఐ, స్పెషల్‌బ్రాంచ్
సుబ్రహ్మణ్యం, సీఐ, డీసీఆర్‌బీ
ప్రవీణ్‌కుమార్, ఎస్‌ఐ, ఫింగర్ ప్రింట్
డిల్లీశ్వరి, సీడీపీఓ, గుత్తి
షకీలాబేగం, ఎంపీడీఓ, బొమ్మనహాల్
పుల్లయ్య, ఎంపీడీఓ, అనంతపురం
లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ, యాడికి
హేమావతి, ఏడీ, వ్యవశాయశాఖ
రమేష్, ఈఈ, ట్రాన్స్‌కో
సుదేంద్రరావు, ఈఈ, అనంతపురం
ప్రతాప్, ఈఈ, జలవనరులశాఖ
రఘు, డీఈ, అనంతపురం
అంజుమాన్, డీఈ, ఉరవకొండ
మురళీధర్, డీఈ, గుత్తి
రాజశేఖర్, డీఈ, శింగనమల
నాగేంద్ర, ఏఈ, ఆర్‌అండ్‌బీ
లక్ష్మీనారాయణ, ఏఈ, డి.హీరేహాల్
రమేష్‌బాబు, ఆర్‌ఎం, స్టేట్‌బ్యాంకు
పెన్నేశ్వరి, మేనేజర్, మార్క్‌ఫెడ్
శివశంకర్‌రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్, కెనరాబ్యాంకు
డాక్టర్ పరదేశినాయుడు, ట్యూటర్, జీఎంసీ, అనంతపురం
డాక్టర్ మాణిక్యరావు, అడిషనల్ డీఎంఈ
డాక్టర్ భీమసేనాచారి, జీజీహెచ్, అనంతపురం
బసవరాజు, డీఓ, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్
రాజ్‌గోపాల్, ఎంవీఐ, రవాణాశాఖ
చెన్నకేశవులు, డీటీ, అనంతపురం
ప్రభంజనరెడ్డి, డీటీ, అనంతపురం
ఎం.బాషా, డీటీ, కలెక్టరేట్
ఆంజనేయులు, డీటీ
కిరణ్మయి, డీటీ
ఉదయ భాస్కర్, డీటీ, గుంతకల్లు
ఆదినారాయణ, డీటీ, గుంతకల్లు
శ్వేత, డీటీ, యల్లనూరు
జి. నాగరాజు, డీటీ, కళ్యాణదుర్గం
వెంకటేశులు, డీటీ, కళ్యాణదుర్గం
సూర్యనారాయణ, డీటీ, సివిల్‌సప్లై
నాగమణి, డీటీ, సివిల్‌సప్లై
సందీప్‌కృష్ణ, ఆర్‌ఐ, అనంతపురం
సంధ్యారాణి, ఆర్‌ఐ, బుక్కరాయసముద్రం
విద్యాపతి, పీపీ, పోక్సో కోర్టు
శివశంకర్, ఏఆర్‌ఎస్‌ఐ
బ్రహ్మయ్య, ఎస్‌ఐ, ఎక్సైజ్ శాఖ


జెండా ఎగురవేస్తున్న డీఐజీ షిమోషి



జెండా ఎగురవేస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

జాతీయ స్థాయి అవార్డు అందుకున్న గోళ్ల సర్పంచ్

కళ్యాణదుర్గం రూరల్: ఢిల్లీలోని ఎర్రకోట వద్ద గురువారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవంలో కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామ సర్పంచ్ కవిత పాల్గొన్నారు. గోళ్ల పంచాయతీకి ఉత్తమ జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం కింద ఆమెకు ఢిల్లీలో జరిగే వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానం అందింది. దీంతో వేడుకల్లో పాల్గొన్న ఆమె ఆర్‌జీఎస్‌ఏ స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.


ఢిల్లీలో ఆర్‌జీఎస్‌ఏ స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ కవిత

అభివృద్ధి పట్టాలపై గుంతకల్లు డివిజన్


ఆర్‌పీఎఫ్‌ల గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఆర్‌ఎం విజయ్‌కుమార్


మాట్లాడుతున్న జీఆర్‌పీ ఎస్పీ చౌడేశ్వరీ

- పంద్రాగస్ట్ వేడుకల్లో డీఆర్‌ఎం విజయ్‌కుమార్

గుంతకల్లు: ప్రయాణికుల భద్రత, సరుకు రవాణా తదితర అన్ని విభాగాల్లో గుంతకల్లు డివిజన్ ఆల్‌రౌండ్ ప్రతిభతో దూసుకెళుతోందని రైల్వే డివిజనల్ మేనేజర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ఆర్‌పీఎఫ్‌ల గౌరవ వందనం స్వీకరించి, మాట్లాడారు. ఈ ఏడాది ఏప్రిల్–జూలై మధ్య 3,624 మిలియన్ల టన్నుల సరుకు రవాణా ద్వారా రూ.214.15 కోట్లు, 13.954 మిలియన్ల ప్రయాణికులు టిక్కెట్ల కొనుగోలు ద్వారా రూ.351.76 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లు వివరించారు. ఎన్‌ఎఫ్‌ఆర్ రెవెన్యూ ద్వారా రూ.5.20 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. గుంతకల్లు డివిజన్‌లో విద్యుద్దీకరణ పనులు, గుంతకల్లు–గుంటూరు డబ్లింగ్ రైలు మార్గం పనులు పూర్తి చేశామన్నారు. 350 లోకోలతో అతిపెద్ద డీజిల్ షెడ్‌గా గుత్తి డీజిల్ షెడ్ ఖ్యాతిగాంచిందన్నారు. అనంతరం డివిజన్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రైల్వే హైస్కూల్, చందమామ పాఠశాల, ఎన్‌సీసీ క్యాడిట్ల సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం సుధాకర్, సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహాన్, సీనియర్ డీసీఎం మనోజ్, ఆర్‌పీఎఫ్ కమీషనర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రతే లక్ష్యం..

ప్రయాణికుల భద్రతే తమ లక్ష్యమని గుంతకల్లు రైల్వే జిల్లా జీఆర్‌పీ ఎస్పీ కె.చౌడేశ్వరి అన్నారు. స్థానిక జీఆర్‌పీ ఎస్పీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించిన వేడుకల్లో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. విశేష సేవలు అందించిన జీఆర్పీలకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీయస్పీ అబ్దుల్‌అజీజ్, సీఐ నగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్‌లో ఇరుక్కున్న మంత్రి కేశవ్

అనంతపురం: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ లిఫ్ట్‌లో ఇరుక్కుపోయారు. అనంతపురంలోని అంబేడ్కర్ భవనం వెనుక ఓ ప్రైవేటు హాస్పిటల్‌ను గురువారం మధ్యాహ్నం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి పరిశీలనకు లిఫ్ట్‌లో వెళ్తుండగా, మార్గమధ్యలోనే ఆగిపోయింది. ఈ క్రమంలో కొన్ని ఊపిరి ఆడక మంత్రి ఇబ్బంది పడ్డారు. కొన్ని నిమిషాల తర్వాత సిబ్బంది ఎట్టకేలకు తలుపులు తీయడంతో మంత్రి వేగంగా బయటకు వచ్చి ఊపిరితీసుకున్నారు.

మూడు రోజుల్లో కుమార్తె పెళ్లి.. గుండెపోటుతో తండ్రి మృతి


రామాంజనేయులు (ఫైల్)

బొమ్మనహాళ్: మూడు రోజుల్లో పెళ్లి వేడుక జరిగే ఇంట్లో కుటుంబ యజమాని గుండె పోటుకు గురై మృతి చెందాడు. వివరాలు... బొమ్మనహాళ్ మండలం బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన పూరి రామాంజనేయులు (48), ఆదెమ్మ దంపతుల కుమార్తె ఐశ్వర్యకు అదే గ్రామానికి చెందిన యువకుడితో మరో మూడు రోజుల్లో పెళ్లి జరగాల్సి ఉంది. ఈ క్రమంలో గురువారం తీవ్ర గుండెపోటుకు గురై రామాంజనేయులు మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకుని ఐశ్వర్య పెళ్లి ఆగిపోయింది.

ఇరువర్గాల ఘర్షణ.. ఏడుగురికి గాయాలు


గాయపడిన వైఎస్సార్‌సీపీ నాయకులు

యాడికి: వైఎస్సార్‌సీపీ, టీడీపీ నాయకుల మధ్య చోటు చేసుకున్న పరస్పర దాడుల్లో ఇరువర్గాలకు చెందిన ఏడుగురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు... యాడికి మండలం బోయరెడ్డిపల్లి సమీపంలోని పెన్నా సిమెంట్ కర్మాగారానికి పొలాల రస్తా నుంచి బొగ్గుల లారీలు గ్రామంలోకి వస్తుండడంతో అదే దారిలో ఉన్న టీడీపీకి చెందిన రైతులు పంట పొలాలు దెబ్బ తింటాయని అడ్డుకున్నారు. అయితే కొన్నేళ్లుగా ఆ మార్గంలో టాక్టర్లు, లారీలు తిరుగుతున్నాయని, ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా అడ్డుకోవడం సబబు కాదని వైఎస్సార్‌సీపీకి చెందిన ఓబులేసు, లక్ష్మీనారాయణ, రామచంద్ర, బొజ్జక్క సర్దిచెప్పబోయారు. ఆ సమయంలో వాగ్వాదం చెలరేగి ఇరువర్గాలుగా విడిపోయి దాడులు చేసుకున్నారు. ఘటనలో వైఎస్సార్‌సీపీకి చెందిన నలుగురితోపాటు టీడీపీకి చెందిన ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసులు అక్కడకు చేరుకుని ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్నారు. క్షతగాత్రులను తాడిపత్రిలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశారు.

క్లుప్తంగా

నివాళి



పుల్లారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని పులేటిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్లారెడ్డి తన పొలంలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా ట్రాక్టర్ తిరగబడి గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సాయంత్రం మృతుడి గ్రామానికి వెళ్లారు. పుల్లారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోవిందరెడ్డితో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు అవార్డులు



అవార్డులు అందుకున్న ఆర్టీసీ సిబ్బంది

అనంతపురం సెంట్రల్: ఏపీఎస్ ఆర్టీసీలో ఉత్తమ సేవలందించిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్‌ఎం సుమంత్ ఆర్ ఆదోని అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో డీఈఈ సురేంద్ర బాబు, డీఎం నాగభూపాల్, డిప్యూటీ సూపరింటెండెంట్ రామాంజనేయులు, డ్రైవర్ మోహిద్దీన్, కండక్టర్ యూసూఫ్, మెకానిక్ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్లు నాగార్జున, సాయి ప్రసాద్, టీటీఐ షమ్మద్దీన్, హెడ్ కానిస్టేబుల్ బాలన్న, కానిస్టేబుల్ ఆంజనేయులు, గౌసియా, జూనియర్ అసిస్టెంట్ హెచ్‌ఎన్‌పీ రావ్, రంగయ్య, లైసన్ అసిస్టెంట్ శేఖర్, కండక్టర్ వంశీ, డీఎంఈ కొండయ్య తదితరులు ఉన్నారు.

సూర్య ఆస్పత్రి ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం మెడికల్: నగరంలోని సాయినగర్‌లో సూర్య ఆస్పత్రిని మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం ప్రారంభించారు. పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని నిర్వాహకులు డాక్టర్ సూర్యప్రకాష్, డాక్టర్ సాయి కిరణ్మయికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి సన్మానం



వైద్యాధికారి శివకృష్ణ చేతుల మీదుగా అవార్డులు స్వీకరిస్తున్న వైద్య సిబ్బంది

రాప్తాడు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో డెలివరీలు ఎక్కువగా చేయించిన వైద్య సిబ్బందిని వైద్యాధికారి శివకృష్ణ గురువారం పురస్కారాలతో సన్మానించారు. తొలుత పీహెచ్‌సీలో జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పీహెచ్‌సీలో ప్రసవాలు తక్కువగా జరిగేవన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి నెలకు 3 నుంచి 5 ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. ప్రసవాలు ఎక్కువగా జరిగేందుకు చొరవ చూపిన వైద్య సిబ్బందికి పురస్కారాలు అందజేయడం జరిగిందన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం



చెన్నేకొత్తపల్లిలో పారిశుధ్య కార్మికులను సన్మానించిన దృశ్యం

చెన్నేకొత్తపల్లి: 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చెన్నేకొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న నరసింహులు, చంద్రశేఖర్, నరసమ్మ, సుబ్బమ్మ, ముత్యాలమ్మను శాలువాలు కప్పి, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ధనుశ్రీ, కార్యదర్శి శ్యామల, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వం.. త్రివర్ణమయం

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



మాట్లాడుతున్న మేయర్ వసీం, చిత్రంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఏజీఎం సుబ్బారెడ్డి



మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



జెండా వందనం చేస్తున్న జేఎన్‌టీయూ వీసీ హెచ్.సుదర్శన రావు



జెండా ఆవిష్కరిస్తున్న ఎస్కేయూ వీసీ అనిత



రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో..



లలిత కళాపరిషత్తులో..



జెండా ఆవిష్కరిస్తున్న ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాల వైస్ చైర్మన్ చక్రధర్ రెడ్డి

అనంతపురం సిటీ: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో మువ్వన్నెల జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. తరువాత శాంతికి చిహ్నంగా కపోతాలు ఎగురవేశారు. అనంతరం జెడ్పీ వరండాలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన వారి సేవలను స్మరించుకుంటూ భావి తరాలకు కూడా తెలియజెప్పాల్సిన బాధ్యత పౌరులుగా మనపై ఉందన్నారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సీఈఓ ప్రభాకర్‌రావు, పీఆర్ ఈఈ చంద్రశేఖర్ రావు, డీఈఈలు, జెడ్పీ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహనీయుల బాటలో నడుద్దాం..

అనంతపురం కార్పొరేషన్: మహనీయులు చూపిన మార్గంలో పయనించి, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవుదామని మేయర్ వసీం పిలుపునిచ్చారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మేయర్ వసీం మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగం వల్ల స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. తమ పాలనలో నగరంలో రూ.వందల కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రోడ్లు, కాలువలు, కమ్యూనిటీ హాళ్లు తదితర అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కమిషనర్ పీవీవీఎస్ మూర్తి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేసి నగరాభివృద్ధికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి మేయర్ వసీం, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, అదనపు కమిషనర్ శ్రీహరిబాబు, డిప్యూటీ కమిషనర్ వెంకటేష్, నగరపాలక సంస్థ కార్యదర్శి సంగం శ్రీనివాసులు, ఈఈ సూర్యనారాయణ, డీఈలు సుభాష్, రవీంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపుల హేమావతి, తహసీల్దార్ విజయకుమారి, మండల కన్వీనర్ జూటూరు శేఖర్, సీఐ టీవీ శ్రీహర్ష, ఎంపీడీఓ సాల్మన్, ఎంఈఓ మల్లికార్జున, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం అగ్రికల్చర్: స్థానిక జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) ఆవరణలో సీఈఓ కె.సురేఖా రాణి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ అధికారులు ఏబీ రామ్‌ప్రసాద్, విజయచంద్రారెడ్డి, సుఖదేవబాబు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. డీసీఎంఎస్, వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, ఏపీఎంఐపీ, సెరికల్చర్, మార్కెటింగ్ తదితర శాఖల కార్యాలయాల్లో జెండా ఎగుర వేశారు.

ఆత్మకూరు: స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ పాఠశాల చైర్మన్ కందుల ఓబుళపతి వారి తల్లి జ్ఞాపకార్థం రూ.15 వేలు విలువైన బహుమతులు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనాయక్, ఎంపీపీ హేమలత, సర్పంచ్ వరలక్ష్మి, డాక్టర్ సబిహా సుల్తానా పాల్గొన్నారు.

అనంతపురం కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ కార్యాలయాలతో పాటూ స్వచ్ఛంద సంస్థలు, సాహితీసంస్థలు, కళాక్షేత్రాల్లో జాతీయ జండా రెపరెపలాడింది. లలిత కళాపరిషత్తులో కార్యదర్శి పద్మజ, ఎల్కేపీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సోమిరెడ్డి, రామగోవిందు, ఆదినారాయణరెడ్డి, రామాంజనేయులు, ఎస్వైకే డీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు. హెచ్చెల్సీ కాలనీలో నసనకోట ముత్యాలమ్మ దేవతను జాతీయ పతాకంతో కూడిన వస్త్రధారణ అలంకారం ఆకర్షించింది. స్వామి దయానంద ఆశ్రమంలో డాక్టర్ సత్మానంద, చక్రపాణి, ఎస్కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణయ్య డాక్టర్ నిర్మలా మురళీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో..

అనంతపురం ఎడ్యుకేషన్: అనంతపురం నగరం, రూరల్ పరిధిలోని వివిధ పాఠశాలలు, కార్యాలయాల్లో గురువారం 78వ పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహనీయుల బాటలో నడుస్తూ వారిని మార్గదర్శకంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. అశోక్‌నగర్‌లోని మినర్వా పాఠశాలలో దేశం కోసం పాటుపడిన వీరుల త్యాగాలను కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఎస్కేయూ, జేఎన్‌టీయూలో..

అనంతపురం సెంట్రల్: స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎస్కే యూనివర్సిటీ, జేఎన్‌టీయూలో ఘనంగా నిర్వహించారు. ఎస్కేయూలో వీసీ ఆచార్య బి.అనిత, జేఎన్‌టీయూలో వీసీ హెచ్.సుదర్శనరావు జెండా ఆవిష్కరించారు. యూనివర్సిటీలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



మినర్వా పాఠశాలలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు



మాంటిస్సోరి స్కూల్‌లో..



ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో..



జెండా ఎగురవేస్తున్న డీసీసీబీ సీఈఓ కె.సురేఖా రాణి

ఎంపీటీసీ సభ్యురాలికి అవమానం

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కుర్చీ వేయకుండా నిలబెట్టిన వైనం



కుర్చీ వేయకపోవడంతో నిలబడిన ఎంపీటీసీ సభ్యురాలు వెంకట లక్ష్మి

రాప్తాడు రూరల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సాక్షిగా అనంతపురం రూరల్ మండలం నరసనాయనికుంట ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలికి ఘోర అవమానం జరిగింది. కనీసం ప్రొటోకాల్ పాటించకుండా టీచర్లు రాజకీయం చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు.. గురువారం ఎన్ఎన్ కుంట ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్పంచ్, ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కనీసం వార్డు మెంబరు హోదా లేని వారికి కూడా టీచర్లు కుర్చీలు వేసి కూర్చోబెట్టి గౌరవం ఇచ్చారు. అయితే స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు వర్తే వెంకటలక్ష్మికి మాత్రం కనీసం కూర్చోమని కూడా చెప్పలేదు. కార్యక్రమం పూర్తయ్యే దాకా ఆమె పక్కన నిలబడే ఉన్నారు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో ఇక్కడ టీచర్లూ రాజకీయం చేశారు. ఎలాంటి హోదా లేని వారిని వేదిక పైకి పిలిచి కుర్చీల్లో కూర్చోబెట్టిన టీచర్లు.. ఎంపీటీసీ సభ్యురాలిని మాత్రం కావాలనే అవమానపరిచారు. ఈ వ్యవహారంపై ఇన్‌చార్జ్ హెచ్ఎం సంధ్యారాణి మాట్లాడుతూ.. 'సర్పంచ్, ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌ను పిలిచాం. వారి వరకు మాత్రమే ప్రోటోకాల్ ఉంటుంది. తాము పిలవకపోయినా గ్రామ పెద్దలు కొందరు వచ్చారు. వారందరూ కుర్చీల్లో కూర్చున్నారు. ఎంపీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి కూడా కుర్చీలో కూర్చుని ఉంటే మేము వద్దని చెప్పేవాళ్లం కాదు కదా?' అని చెప్పడం విశేషం. ఎంపీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. తాను కేవలం వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యురాలు కావడంతో అవమానించారు. ఎవరో చెప్పిన మాటలు విని టీచర్లు ఇలా చేయడం సమంజసం కాదన్నారు.

కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో 'ఎట్ హోమ్'



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, చిత్రంలో మంత్రి కేశవ్, ఎంపీ, ఎమ్మెల్యేలు

అనంతపురం అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ గురువారం రాత్రి తన క్యాంపు కార్యాలయంలో ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, గుమ్మనూరు జయరాం, అమిలేని సురేంద్రబాబు, కాలవ శ్రీనివాసులు, ఎస్పీ కేవీ మురళీ కృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న పాల్గొన్నారు. ఎట్ హోమ్‌లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమాలు ఆర్‌డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్, డీఎఫ్ఓ వినీత్‌కుమార్, డీఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్

అనంతపురం ఎడ్యుకేషన్: కలకత్తాలో వైద్యురాలిని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. మెడికల్ విద్యార్థులు చేపడుతున్న నిరసన దీక్షకు గురువారం ఎస్ఎఫ్ఐ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా ఓతూరు పరమేష్, జిల్లా అధ్యక్షుడు సిద్దు, బాలికల విభాగం జిల్లా కన్వీనర్ రజిత మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంలో ఇప్పటికీ దేశంలో మహిళలకు రక్షణ కరువైపోయిందన్నారు. కలకత్తా ఘటనలో ఇప్పటిదాకా నిందితుల్ని అరెస్టు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మహిళా రక్షణే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మెడికల్ విద్యార్థి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు భీమేష్, శివ, గణేష్, సాయి, వీరు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం



డీఆర్‌డీఏ ఏపీడీ ఈశ్వరయ్యకు ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్



పద్మావతి, జూనియర్ అసిస్టెంట్, డీపీఓ

వి.శ్రీ, మేనేజర్, డీఐజీ ఆఫీస్

వెన్నపూస ప్రశాంతి, మహిళా పోలీసు

నాగేంద్ర, ఏఓ, అనంతపురం



ఆదినారాయణ, అటెండర్, కలెక్టరేట్



ప్రశాంత్ కుమార్, డేటాఎంట్రీ ఆపరేటర్



అనిల్ కుమార్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్



బద్రీనాథ్, డీఆర్ఓఎం, ఎన్ఐసీ కలెక్టరేట్



వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్, సోషల్ వెల్ఫేర్

పద్మ, సీఓ, డ్వామా, అనంతపురం



నారాయణరెడ్డి, సర్వేయర్, అనంతపురం



హరినాథ్, హెచ్‌సీ, పోలీసు శాఖ



హరికృష్ణ, ఆర్‌హెచ్‌సీ, ఎస్ఓజీ



యశోద, హోంగార్డు, అనంతపురం



విజయలక్ష్మి, ఏఓ, డ్వామా, అనంతపురం



ప్రవీణ్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్



శ్రీనాథ్‌రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్, అనంతపురం



నాగలక్ష్మయ్య, లైన్‌మెన్, రాప్తాడు



గౌతమ్‌రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్, కలెక్టరేట్



కళావతి, అటెండర్, కలెక్టరేట్



నూర్‌మహ్మద్, మినిస్టీరియల్ స్టాఫ్



పల్లవి, హార్టికల్చర్ ఆఫీసర్, అనంతపురం

పశ్చిమ బెంగాల్ సీఎం రాజీనామా చేయాలి



మెడికల్ విద్యార్థుల దీక్షకు సంఘీభావం తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

అనంతపురం ఎడ్యుకేషన్: మహిళలకు రక్షణ కల్పించలేని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు డిమాండ్ చేశారు. కలకత్తా ఆర్జీకేఏఆర్ మెడికల్ కళాశాల పీజీ విద్యార్థిని హత్యను నిరసిస్తూ స్థానిక మెడికల్ కళాశాల విద్యార్థులు చేపట్టిన శాంతియుత దీక్షకు గురువారం ఏబీవీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఉమ్మడి అనంతపురం జిల్లా కన్వీనర్ అఖిల్ కుమార్ రెడ్డి మాట్లాడారు. మహిళా ముఖ్యమంత్రి ఉన్న పశ్చిమ బెంగాల్‌లో మెడికల్ విద్యార్థిని హత్య జరగడం సిగ్గుచేటన్నారు. దుండగులను తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు దివాకర్, నగర కార్యదర్శి భరత్, సుధీర్, విజయ్, భూత రాజు పాల్గొన్నారు.